విశాలాంధ్ర సాహితీ స్రవంతి



కేరళసాహిత్యంలో పెచ్చు పెరుగుతున్న చౌకబారుశృంగారమూ, శ్లేష రచనలూ

[గతవారం పంజాబీ సాహిత్యంలో మితిమీరుతున్న సెక్సు, హింసాప్రవృత్తి ధోరణుల గురించి బల్వంత్ గార్గి వ్రాసిన వ్యాసం ప్రచురించాం.

కేరళ సాహిత్యంలో ఇటీవల పెచ్చుపెరుగుతున్న చౌకబారు శృంగార సాహిత్యం, శ్లేషార్థాలు గురించి శ్రీ ఒ. వి. విజయన్ "మెయిన్‌స్ట్రీమ్"లో వ్రాసిన వ్యాసం ఆధారంగా కొంత సమాచారం ఈవారం యిస్తున్నాము కేరళ సాహిత్యం గురించిన ఈ సమాచారం కొంత స్థూల పరిశీలనకైనా తోడ్పడగలదని భావిస్తున్నాం.]

మలయాళం సాహిత్యం నేడు స్వసంవర్ధన రాహిత్యం, ఉద్వేగ రహితంతయిన ధోరణులతో బాధపడుతూంది. గతంతో పోల్చిచూసి చెప్పగల విమర్శకులు అనేదేమంటే ఈ లోపాలు ఉన్నప్పటికీ, మలయాళ సాహిత్యంలో ఇటీవల కొన్ని అత్యున్నతమైన రచనలు లేకపోలేదనీ. యావత్తు సాహిత్యాన్నిచూస్తే దేశంలో ప్రథమ శ్రేణిఅభివృద్ధి నందిన ఇతర భాషలతో సమానంగానూ కొన్ని సందర్భాలలో వాటికంటే ముందంజ వేసినదిగానూ కూడా ఉందని అంటున్నారు. అయితే ఇది ఒక ఊరడింపువిషయం మాత్రం కాకూడదు. ఎందుకంటే అంతర్జాతీయ స్థాయితో పోల్చి చూసుకుంటే భారతదేశసాహిత్యస్థాయి ఇంకా చాలా వెనుకబడే వుంది.

మలయాళ సాహిత్యం ఈవిధంగా వెనుకబడి ఉండడానికి విస్పష్టమైన కారణాలు ఏమిటి ? అంటే చెప్పడంకిష్టమే. మలయాళ సాహిత్యంలోనేడువికరకమైనచౌకబారుతనం. భీరుత్వం, హాస్యసృష్టి ఎందుకున్నవో చెప్పాలంటే అనేక సాంఘిక, చారిత్రకకారణాలు చివరకు మతైక విషయాలనుకూడా కారణంగా చెప్పవలసి రావచ్చు.

అయితే ఈ బెరుకుతనం భీరుత్వం కేవలం స్త్రీ పురుషసంబంధాలకే అన్వయించదు. ఏదైనా ఒక ప్రాణను పరుషంగా, నీచంగా మాట్లాడేటట్లు చేసినా అది అమర్యాదకరంగా చాలామంది రచయితలకు కనబడటంలేదు. పుట్టుకతో మధ్యతరగతికి చెందిన వారైనా, కృత్రిమమైన అనేక ఫ్యూడల్ విలువలను ఇంకా వదిలిపెట్టకుండా ఉన్న విలక్షణమైన సామాజిక విషాదకరమైనఅంశం ఇందులో కనబడుతూంది. నరనరానజీర్ణించిపోయిన, ఏనాడో బూటకంగా తయారైన సనాతన సంప్రదాయాలకు కట్టుబడిపోయి ఉండిన లక్షణాలు కూడా ఇందుకు కారణంగా కనబడుతాయి.

ఈనాడు మార్కెట్లో సెక్సు రచనలు వేడిపకోడీలవలె అమ్ముడుపోతాయన్న విషయాన్ని గుర్తించిన రచయిత తన రచనలో "సెక్సు" మోతాదును దారాళంగా జొప్పించడానికి చూస్తున్నాడు. అందుకు ఎంతమాత్రం వెనుదీయటంలేదు, ఎబ్బెట్టుగా చూడటంలేదు.

హెచ్చుతున్న "సెక్సు" మోతాదు

నర్మగర్భంగా "సెక్సు"ను వీలైనంతగా జొప్పించుతూనే ఉన్నారు ఇక కేవలం కొక్కోకాన్ని తలదన్నిన చౌకబారు పచ్చి శృంగార రచనలు రహస్యంగా పుంఖానుపుంఖాలుగా అచ్చవుతూనే ఉన్నాయి సందుగొందుల్లో విరివిగా అమ్ముడవుతూనే ఉన్నాయి ఈచౌకబారు సాహిత్యాన్ని ఉత్పత్తి చేసే వారికి సాహిత్యరీత్యారాణించాలన్నఉద్దేశ్యంఉండనే ఉండదు. పశ్చిమ దేశాలలో ఉత్పత్తి అవుతున్న అణాకాని పచ్చి శృంగార డిటెక్టివ్ సాహిత్య'సరుకును'తమరచనలకునమూనాగా చేసుకుని తమ భావలోకిదించేస్తున్నారు. ఈ భావదుష్టసాహిత్యం గురించి మనంఅంతగా ఆందోళన పడనక్కర లేదు కానిసాహితీపరులుగా ఉన్నవారి రచనలలో హెచ్చుతున్న సెక్సు మోతాదు గురించే మనం పట్టించుకోవలసిన అవసరంఉంది. ఈ రచయితలు నేడు సెక్సు గురించి విస్మయకరమైన "చైతన్యాన్ని" ప్రదర్శించుతున్నారు. ఉదాహరణకు వ్యభిచారాన్ని వీరు అందలానికెత్తుతున్నారు. చాలా దోష భూయిష్టమైన పద్ధతిలో ఈపని చేస్తున్నారు ఒకవైపు నీతి ప్రవర్తన కావాలంటూనే అవినీతి ప్రవర్తనను, కళంక జీవితాన్ని ఆసాంతం వర్ణించి. పాఠకునిచే లొట్టలు వేయిస్తున్నారు. నీతులు, ధర్మబోధలు మధ్య అంతులేని కాముకలాపాల్ని రుచిమాపిస్తున్నారు

ఇది కేవలం అల్పవయస్కుల ధోరణిగా ఉందని వేరే చెప్పనక్కరలేదు, సమాజంలో సెక్సు విశృంఖలత ఎక్కువగాఉన్నదని ఒకవైపున అనుకుంటూనేరచయితగాని పాఠకుడుగాని దానిగురించి ఎక్కువగా పట్టించుకోవడం ఎందుకూ నైతికవిలువలను. సత్ప్రవర్తనను ప్రబోధించే సాహిత్యాన్నే ఎక్కువగా వారు రచించవచ్చు దరించవచ్చుగదా ! అసలు విషయం ఏమంటే రచయిత, పాఠకుడు యిందుకు సంసిద్ధంగావటంలేదు సెక్సు మోతాదు ఎక్కువగాఉండే రచనలంటే మోజు ప్రదర్శించుతున్నారు అట్టి స్థితిలో భగవద్గీతలోను, బైబిల్‌లోను లేక సెంట్ అగస్టిన్ ప్రవచనాలలోను నిషా కల్గించేవి హుషారిచ్చేవి ఏముంటాయి గనుక !

ఆత్మవంచనా శిల్పం — శ్లేషార్థాల దుష్కృత

ఈ పరిస్థితి నేడు కేరళ సాహిత్యలోకంలో ఇదివరకెన్నడూ లేనంత ఆత్మవంచన, పరవంచనలకు దారితీస్తున్నదని చెప్పవచ్చు. స్త్రీ ఆపాదమస్తకం వర్ణించడంలో సిగ్గుబిడియం వదలిపెట్టి ఏరచయితన్యాయంగావర్ణించలేదు. ఉదాహరణకు వక్షోజాలవంటి దేశీయమైన పద ప్రయోగాన్ని ఎవరూ సాధారణంగా చేయుటం అలవాటులేదు. పర్యాయంగా. ఒక వేళ ఆ దేశము యందు వక్షోజాల్ని సంస్కృత పదాలమాటున ఆచ్ఛాదితంగానే ఉంచి వర్ణించడంలో ఎవరూ సంకృష్టిచెంది పూనుకోరు లేకపోయింది సంస్కృత పదం "స్తన" అన్న ఒకగౌరవనీయ వాచకం ప్రయోగిస్తున్నా, తత్సంబంధమైన వర్ణనలతోనే నింపివేస్తున్నారు వక్షోజాల వర్ణనలతోనే మైమరచిపోతూంటే ఇక ఇతర అంగాంగ వర్ణనల్లో ఎంత రెచ్చిపోవటం కనిపిస్తుందో వేరుగా చెప్పనక్కరలేదు

ఈ శ్లేషార్థాలు ద్వంద్వార్థాలు నేటి కేరళ సాహిత్యంలో చివరకు ఒక జబ్బుగా పరిణమించాయి తాను నిజంగా చెప్పదలచుకున్నది బాహాటంగా చెప్పడానికి తాను ఒక శాస్త్రీయ స్థలో ఉన్నట్టు రచయిత భావించుకొనక తన మనసులో భావాన్ని వ్యక్తీకరించడానికి డొంకతిరుగుడు పద్ధతిలో విపరీత పదజాలాన్ని ప్రయోగించడం జరుగుతూంది. మలయాళ భాషలో ఏ రచననైనా తీసుకుంటే ఆదికావ్యం కథలదగ్గరనుండి చిన్న కథ. కవిత ఏదైనా గానివ్వండి అందులో మూడు వంతులు తప్పాటాలు ఉంటుంది ఈతప్పాటాలుతగ్గించి మిగిలిన నాల్గవవంతు ఉంచినా సరిపోతుంది సంప్రదాయసిద్ధంగా వ్రాస్తున్నా మనుకుంటూ అనవసర ఉపోద్ఘాతాలూ, వివరణలు, వ్యాఖ్యానాలు చేయడం జరుగుతూంది నటాటోపంఎక్కువగాప్రదర్శించబడుతూంది.

అందుచే కేరళ సాహిత్యంలో నేడు నిరుత్సాహకరంగా కనుపించేది ఏమంటే మానవ జీవిత కళీన విలువలకు సంబంధించి నంతవరకు నిజాయితీ లోపించడమే కాక, చౌకబారు ధోరణులు, పతన ధోరణులు విపరీతంగా పెరుగుతున్నాయి.

ఇక కాల్పనిక సాహిత్యం గురించి. ఇందులో "చైతన్య ప్రవంతి' (సర్రియలిస్టు ధోరణి) గురించి చర్విత చర్వణ జరుపుతూండటం విచిత్రంగా కనుపించుతుంది. ఇదేదో పాత బ్రిటిష్ చరిత్రలోని గులాబీలయుద్ధం గురించి యిప్పుడు వాదించుకున్నట్లు ఉంటుంది. ఇది న్యాయంగా గత తరంలోని రచయితలకు, కావ్యాలకు సంబంధించిన సమస్య అయితే ఈనాటి రచనలు కేవలం ఆధునిక విషయాలకే పరిమితం కావాలని ఎక్కడాలేదు. జేమ్సు జాయిస్ తన నవలలో పాత కథా సంవిధానం నుండి విడివడటానికి ఈ చైతన్య ప్రవంతి విధానాన్ని ఒక ప్రధాన సాధనంగా చేసుకున్నారు.

అషామాషీగా....

కథ చెప్పుకుంటూ పోయే పాత సాంప్రదాయంనుండి విడివడి కథ కథనంలో గమ్మత్తులూ, చమక్కులూ ప్రవేశపెట్టే ప్రతి మలయాళ రచయిత తాను ప్రయోగికంగా ఇలా చేస్తున్నానని అంటున్నారు. కాని ఇంతకంటే హాస్యాస్పద విషయం మరొకటిలేదు. అయితే ఈ ప్రయోగాలలో లోతైన పరిశీలన కాని. మానవ జీవితానుభవాలను మదించడం గాని. ఏమీ కనబడటంలేదు రచనలలో ఇటువంటి సునిశిత పరిశీలన లేనప్పుడు అవి ప్రయోగ రీత్యాచెప్పుకోదగిన రచనలు ఎలాఅవుతాయి? మానవ జీవితంలోని అగాధాలలోకి దూకడం అంటే, ఏవో నాల్గు అషామాషీ మాటలు చెప్పడం కాదు. అట్టి అగాధాలను తరచినప్పుడు అందులోని విశేషాలను, వైవిధ్యాన్ని చిత్రించటానికి సంపూర్ణంపడాలి. ఒక విభిన్న మార్గాన్ని, రీతిని అలవరచుకోవాలి. మానవ జీవితం గురించిన ఆత్మావలోకన ఎక్కువ ప్రసరితం కావాలి అనుభవానువ్యక్తీకరణలో సునిశిత దృష్టి పద ప్రయోగంలో నూతనత్వం కావాలి కథ కథనంలో కూడా కొత్తదనం చూపాలి.

ఇంగ్లీషు సాహిత్యంలోను, పశ్చిమదేశాల సాహిత్యంలోను వచ్చిన నూతన రీతులన్నీ, మానవ జన్మ పట్ల, నిగూఢమైన అతని భవితవ్యం పట్ల, అనివార్యమైన మానవుని మృత్యువుపట్ల మానవునిలో పెరిగిన కొత్త సానుభూతి పర్యవసానమే. అస్తిత్వవాదం గురించిన తాత్విక భావనను. అతదుపరి ఈ వాదం రేకెత్తించిన భావనలను గుణాత్మకమైన మార్పు కనబడుతుంది.

అస్తిత్వవాదం కూడా ఒకరకమైన వేలంవెర్రి వాదంగా ఎంచే అనేకమంది మలయాళ రచయితల రచనలను పరిశీలించితే ఈ వాదం యొక్క లోతుపాతు లేమిటో తెలియక పోవడం వలన వారు దీనిపై వాదోపవాదాలు దిగడం లేదనిపిస్తుంది. చైతన్య ప్రవంతి వాదానికి వీరు సుదూరంగానే ఉన్నారు. సార్త్రే రచనలను, కోమస్ రచనలను కొద్ది కొద్దిగా చవిచూసిన వారు, వారిని వక్రంగా అనుకరించ ఏమో లేక భారతీయ అధిభౌతిక శాస్త్రానికి అవినాభావిక వాదానికి ఎంతమాత్రం పొత్తులేదని ఖండించడమో జరుగుతూంది. ఉపనిషత్తుల వేదాంతాలను వీరు ఉదహరించుతారు. దాని ఇది అనిగి అనుకుంటారనే పైపైన చదివి చెప్పే రాటలివి. చరమ ఎక్కతిమైనన భారతీయ సంప్రదాయాలనే, వాటిని విస్మరించవచ్చని వీరు అంటూ ఉంటారు. జన్మ పునర్జన్మల గురించిన భారతీయ అవగాహనగురించి అనేక చిలకపలుకలు పల్లిస్తూంటారు. అయితే జన్మ, పునర్జన్మల మధ్య జీవితం గురించి భారతీయ తత్వశాస్త్రం. భారతీయ సంప్రదాయము చెప్పే అనేక విశాల భావాలను వీరు పరిగణనలోకి తీసుకోరు.

అల్పత్వ భావన పర్యవసానం

భారతదేశ సంస్కృతి అనబడేదానిని భారతీయ తాత్విక చింతనను అసమగ్రంగాను, వక్రీకరించబడిన విధంగాను అర్థం చేసుకోవటం. పశ్చిమదేశాల పురోగమనాన్ని చూసి అల్పత్వ భావనలో పడటం ఈ రెండూ నేడు మలయాళ రచయితలను నిర్వీర్యులను చేస్తున్నాయి నిరుత్తరులను చేస్తున్నాయి. నిజం చెప్పాలంటే పశ్చిమ దేశాలలో నేడు వెలువడుతున్న సాహిత్యంలోను, ఆలోచనా విధానంలోను మలయాళ రచయితలకు ఎంతమాత్రం సాన్నిహిత్యంలేదని చెప్పవచ్చు పదిహేనేళ్ళ కితం ఇబ్సన్ ఎవరో, థామస్‌హార్డీ ఎవరో తెలియని మలయాళ రచయితలుండేవారు. తమపాఠకులకుగూడా పైవారిరచనల సంగతి ఏమి తెలియదనిచీరభావన. ఒక ప్రముఖ మలయాళ రచయిత ఇబ్సన్ రచనను మక్కీకి మక్కీ అనుసరించి తన స్వంత రచనగా చెలామణీ చేయజూశాడు.

అయితే మలయాళ సాహిత్యంలో కవిత పరిస్థితి మాత్రం మెరుగుఅని చెప్పవచ్చు. గత తరానికి చెందిన ముగ్గురు గొప్ప కవులు- వల్లథోల్, అస్సన్, ఉల్లూరు - ఇప్పుడు జీవించిఉన్న మహారచయిత శ్రీ జి. శంకరకురూప్ వీరందరికి తమ తమ విశిష్టమైన శైలి, ప్రాచీన రచనా విధానంలో తమ తమ రీతులను కల్గిఉన్నారు. వీరు విశాల దృక్పథంగల కవితా సంప్రదాయాలను కట్టుబడి ఉన్నారు తప్పితే ఆర్య, ద్రావిడకవితా సంప్రదాయాల మేళకలయిక అంటూ ప్రత్యేకంగా ఒనగూర్చినది పెద్దగా ఏమీలేదు. 1940 ప్రాంతములలో నయాగరా జలపాతంవలె హోరెత్తించే పదజాలంతో కవితను సృష్టించిన శ్రీ "వంగంపూవం" మాత్రం ఒక కొత్త ఆకర్షణీయమైన బాణీని ఏర్పరచుకొన్నారు. నూనూగు మీసాల తన్నూయవ్వనంలోనే ఈ రచయిత అద్భుత భావోద్దీపనగల రచనలను చేయగల్గారు. మాటలపొందిక, చక్కని నడకలతో కొన్ని సందర్భాలలో అవి అర్థంలేనివి. అర్థంకానివి అయినప్పటికి ఎంతో సొగసును సృష్టింపగల్గారు. ఎంతో చిన్నతనంలోనే ఈరచయిత మృత్యువాత బడ్డారు. ఆయనతోనే ఆ బాణీ అంతరించింది

ఛందస్సు పరిష్వంగంలో ...

ఇక మిగిలినవారు మలయాళ ఛందస్సు సంకెళ్ళలో చిక్కుకుని భావంకోసం అర్థంకోసం మూసకుండా వ్యర్థ పదాలను వాడటానికి అలవాటు పడిన వారు "ప్రాసకోసం ఏడ్చెనే." అన్న ధోరణిలో వ్రాయడానికి అలవాటుపడినవారు అంతేకాదు ఎంతసేపూ ఉపదేశాలుచేసే ధోరణిలో వ్రాయడానికి ఆలోచించడానికి అలవాటుపడ్డారు. శ్రీ వెయిలోప్పిల్లి శ్రీధర మీనన్ కావ్యం "నాగలోకం" ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు

ఈ కావ్యం కేరళ సాహిత్యం అంతటిలో యిది వరకు సుబ్రహ్మణ్యేశ్వరుని గురించిన గొప్ప గొప్ప వర్ణనలూ, వూహలూ, పద చిత్రాలను గుప్పించిన తదుపరి అవసరమైన, గగుర్పాటు కల్గించే పట్టాల్ని ప్రవేశపెడతారు ఆపద పాముల గురించి ప్రచారంలో ఉన్న అన్ని మూఢ నమ్మకాలను ఖండించుతారు. పాముల పుట్టగా ఉన్న ఆ ప్రాంతాన్ని ఛేదించి వాసయోగ్యంగాను, సేద్య యోగ్యంగానుచేసి ఏ విధంగా సస్యశ్యామలం చేసిందీ ఈ కావ్యం అభయను చెబుతుంది.

ఇది ఒక గ్రామాభివృద్ధి కార్యకలాపాల చరిత్రగా, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు పంచిపెట్టే పుస్తకంగా బాగానే వుంటుంది కాని యిందులో కళాత్మకమైన వాస్తవికత, సామాజిక వాస్తవికత జీవిత వాస్తవికత, కళారూపం దాల్చిన అనుభవం మాత్రం ఉండదు సమకాలీన రచయితల ప్రమాణాలతో పోల్చిచూసుకునే అవకాశంలేనికొందరు రచయితలు తమ వ్యక్తీకరణలో ఏవిధంగా వెనుకబడుతున్నామో, తమ భావప్రకటనకు తమంతతాము ఎటువంటి గుదిబండలు తగిలించుకుంటున్నామో గ్రహించడంలేదు. తాము గొప్ప రచయితల మనుకునే ఇటువంటి వారి చుట్టూ వారి ఆశ్రితులు, అభిమానులుచేరి భజనలు, సన్మానాల గోడలు కట్టివేసి. సంకుచిత పరిధిలో పెట్టి వారిని బైటప్రపంచంలోకి తొంగి చూడకుండా వారు ఏమీ నేర్చుకోకుండాచేయడం వలన జరిగే దుష్పరిణామం ఇదే

వచ్చేవారం

కన్నడ సాహిత్యం :

నాటకం

కథానిక

కదిలింది...

—శ్రీ చందు సుబ్బారావు

"ఏం తమ్ముడూ, ఏమిటి కథ ; ఏదో కొత్తవార్త విన్నాను, అయినా యేం బాగుండలేదే ! వేయక వేయక రొంపిలో వేశావ్ కాలు" వెంకట్రావు వెటకారంగా నిలబడి తెలివిగా ప్రశ్నిస్తున్నాడు. కఠోరంగా కళ్ళలోకి చూసాను. కర్రతో కొట్టినట్లయింది. తలదించుకున్నాడు. మర్రిచెట్టు దాటి వెంకట్రాది కొట్లోకి వెళ్ళాను.

"ఏరోయ్, ఆగు ; ఎన్నాళ్ళకెన్నాళ్ళకు రథంకదిల్నట్టుంది ఓ చిన్నపార్టీ చెయ్యరా" ప్రకాశరావు సిగరెట్ నోట్లోపెట్టుకుని. అగ్గిపుల్ల గీసి దగ్గరగా తీసుకెళుతూ. నాకు చిర్రెత్తింది.

"ఒరేయ్, నీ నోట్లోది సిగరెట్టా, బి. ఏ సర్టిఫికెట్టా..." అన్నాను.

రక్కున సిగరెట్టు తీసివేశాడు పొరపాటు నదేమోననుకుని. "ఏమిట్రా ?" అన్నాడు ముఖం చిట్లించి

"ఇంటలిజన్సు పర్‌వర్ట్‌చేసి మాట్లాడక నువ్వేమీచూడలేదు. కనీసం సరిగా ఊహించలేదు ఒకవేళ నేను అలాచేసినా తప్పులేదు నీవు చాలా ఎత్తున్నావనుకుని 'అరిస్టోక్రసీ' ఆపాదించుకుంటే చరిత్ర ఓసారి జ్ఞాపకం తెచ్చుకో. హీనంగా వెర్రినవ్వులు నవ్వుతూ పడిగాపులుపడికనబడినవోటల్లాకాలు త్రొక్కిన పరం నీదేనని గుర్తుంచుకో" అంటూ విసురుగా వచ్చేశాను.

దారిలో యేదో గుర్తుకొచ్చింది కావాలని కనకం ఇంటికేసి నడిచాను. తడికతోసాను కనకం లేచి నిలబడింది.

"కూసోండి" అని మంచం వాల్చింది. కూర్చున్నాను

"యేటికి వినబాబూ - నా యింటి కొచ్చా ? పూసోఁ మీ కున్న వయసువోద్దీ గందా - నన్నిట్టా తగలబెట్టింది. మీ కూడా యేటికి [illegible]"

"అది సరేగాని, జగ్గడు వచ్చిపోయేముందు ఏ శ్రేమైనా యిచ్చాడా ?"

"ఏంలేదు. ఒట్టి చేతులు చూపించు .."

"మరి వెంకట్రావు ?" అడిగాను "

"వెంకటయ్యగారి దగ్గర జగ్గడి సొమ్మో ఏందున్నయంట. అది ఎరగనంటుందంట .."

"మరెలా బ్రతుకుతావు ?'

"......"

"మళ్ళీ..." అన్నాను ఉలిక్కిపడింది "

"ఇంకింత కాలం నేర్వనులేదూ. రక్తం సెడిపోయింది. కాళ్ళు లాగుతుండాయి ... మామగురుతొస్తన్నాడు."

"మరి నిన్ను వయసులో పోషించేదెవరు .. ?"

"........"

ఆలోచించి. "నేనొకమాట చెప్పనా ?"

వెంటనే నావంక చూసింది నీవేనా చెప్పబోయే దన్నట్టు.

"ఒద్దులే బాబూ ఒద్దు మీ పాలు కారే ఒల్లు యీ మురికిలో ముంచొద్దు. మీకు తెల్దు" ..

"ఏమిటి నీ వనేది" ... ఆగిపోయింది.

"నే చెప్పేది విను..." చెప్పసాగాను.

" .. ... మరి వస్తావా ?" తలూపింది. బయట కొచ్చేశాను.

ఊరంతా కనకం లేచిపోతుందని నిర్ణయించారు. కనకం లాంటి కనకం, అంటుకుంటే మాసిపోయే కనకం. వెంకట్రావుగారి జాగీర్దారీని కాళ్ళతోతన్నిన కనకం, సువర్ణంమీద కొండరాళ్ళను తని నడిచిన కనకం, రంగులో మేదారా ధరించారు. తర్వాత జగ్గడి ముఖాన విసిరివేశారు.

తాళికట్టని జగ్గడు తన కర్గశరీరం అనుకున్నాడు కనకాన్ని కనకం వెనుకటి చరిత్ర మర్చిపోయింది. జగ్గడి విగ్రహానికి పూలహారం వేసింది జగ్గడు వరమిచ్చాడు, పూజారి వెంకట్రావు వహియ నన్నాడు.

జగ్గడి వెంట మిగల సీసుల్లు, గడ్డపనులు, ఏతాం తోపుటలు, నారుముళ్ళు... తవి చూసింది ఒకరి కిద్దరయ్యారు. ఇద్దరూ ఒకరయ్యారు. కనకం శరీరం తళతళలాడింది మెరుగుపెట్టిన బంగారం మయింది పిన్నల్లో. "మామా, చందమామ అట్టుండా దేటికి ?" అంది జగ్గడి వెంట కూర్చుని. జగ్గడు నడుం వాల్చి, 'నీకంటే నేటి...ఒసిపోవే - ఆడికంటే నివ్వు నక్కుగుంటి పిగా' అన్నాడు తల్లకిందు చేసుకుంది.

"పొద్దూ ..కయుల్లాం బుయుందిబా..' అంది జగ్గడిని చేతొన్ను నెడుతూ. కాకిన చేతిని గట్టిగా పట్టుకున్నాడు కనకం నిలబడి మంచంమీద కొచ్చింది. పిల్లి గోడ మీద నుంచి యెగిరి వాళ్ళమీద దూకింది. "ఛీపాడు" అంది కనకం. జగ్గ డికిలించాడు ఓ రోజు వెంకట్రావు ..

"నా ఉంగరం నాకిచ్చేయనా" అన్నాడు జగ్గడితో వికృతంగా నవ్వుతూ

"ఏటిబాబూ, జాగరత్తగా మాట్లాడండి, పెద్దోళ్ళు, తెలిసినోళ్ళు. ఏటా కూతలు ? చెడ్డో ఏదో నా చెంత చేరింది. ఈ గోలితే సయించలేను..." విసురుగా వెళ్ళిపోయాడు జగ్గడు.

వికటాట్టహాసం చేశారు వెంకట్రావు. దానితోగాలి, వెలుతురు, ఎండ నిప్పు, నీళ్ళు అన్నీ బెదిరిపోయాయి.

జగ్గడికి పాము ముట్టిందన్నారు ;

ఒక్కసారి పక్షిలా యెగురుతుందనుకున్న కనకం, రెక్కలు తెగిన పచ్చిలా మూలబడింది. ఏడ్చింది లబోదిబోమంది. ముఖం నల్లబడింది. వసుటుంది శరీరం కృశించింది. ''తెలివితక్కువముఖం" అన్నారు వెంకట్రావు.

* * *

''ఇదిగో కాగితం." గుర్రపుబండి బయటుంది. వందరూపాయలున్నాయి. ఇవివాడుకో నెలకొకానే నీకే యిస్తాడు వాళ్ళు. పని జాగ్రత్తగా నేర్చుకో. నీకేం భయంలేదు... నీలాంటివాళ్ళు చాలామం దుంటారు. వెళ్ళి ఎలా వున్నావో పుత్తరం వ్రాయించు. ఏం?" మౌనంగావుంది కాసేపు.

"చినబాబూ, కపటం లేకుండా అడుగుతున్నాను. ఏటనుకోరుగా...?"

"ఏమిటి ;" అన్నాను తనవంక జూసి.

"మీ సెయ్యేది .?" చెయ్యి చాపాను.

"ఓతడస ముద్దెట్టుకుంటాను ... కళ్ళు పింజాను. పువమి తల్లికి చెప్పలేదాయి. ఎర్రివు బండి కదిలింది

"వెళ్లొస్తా"

"ఊఁ"

కదిలింది బండి నా కళ్ళల్లో నీళ్ళు. వెంకట్రావు ఇంట్లో ఒళ్ళు ఊళ్ళో వాళ్ళ నోళ్ళల్లో నీళ్ళు కలసికట్టుగా కదిలాయి అవన్నీ కలసిన మహా ప్రవాహం కదిలింది.

సమీక్ష

ఉపాధ్యాయవాణి

ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) అధికార పత్రిక
ఏలూరు మహాసభల ప్రత్యేక సంచిక
వెల : : 1 00
సంవత్సరం చందా : 5.00
అర్ధసంవత్సరం చందా : 3.00
విడి ప్రతి : 0.50
పబ్లిషర్, ప్రింటర్, ఎడిటర్
శ్రీ వి. విజయరామరాజు ఎమ్. ఎల్. సి.
అరండల్ పేట, విజయవాడ-2

ఆకర్షణీయమైన ముఖచిత్రంతో, అందమైన గెటప్‌తో ప్రచురించబడిన ఉపాధ్యాయవాణి ప్రారంభ సంచిక మా కార్యాలయానికి చేరింది. ఉపాధ్యాయుల దైనందిన సమస్యలకు సంబంధించిన అనేక వ్యాసాలతోపాటు ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణాన్ని కోరుతూ పలువురు చేసిన విజ్ఞప్తులుకూడా ఇందులో ఉన్నాయి విద్యారంగంపై పరిశీలనాత్మకమైన వ్యాసాలు. ఏలూరులో జరిగిన రాష్ట్ర ప్రథమికోపాధ్యాయ మహాసభ తీర్మానాలు. ఇతర విశేషాలు కూడా ఉన్నాయి. శ్రీ శ్రీ, అద్దుర్ల గార్ల ఆంధ్ర సమైక్యతా ప్రబోధ గేయాలతో, చిన్న కథ. సినిమా పేజీలతో సంచిక ఎంతో ఆకర్షణీయంగా ఉంది. ఉపాధ్యాయులకు ఉపయుక్తమైన జీవోలు కూడా ఆఖరున చేర్చబడినవి. ఉపాధ్యాయ వాణి. ఉపాధ్యాయుల సమస్యలపై ఆందోళనతోపాటు నేటి విద్యారంగంలో ఏర్పడిన అవ్యవస్థను తొలగించడానికి ఐక్యఉద్యమ నిర్మాణానికి ఈపత్రిక తోడ్పడ గలదని ఉపాధ్యాయుల అభిమాన పత్రికగా వర్ధిల్ల గలదనీ, ఆశించుచున్నాం. ఉపాధ్యాయులే కాదు విద్యారంగంపై ఆసక్తిగల ప్రతి ఒక్కరూ చదవ దగింది

వీచికలు

(కవితా సంకలనం)

కృష్ణమూర్తి, చక్రవర్తి, వెంకట్రావు విశ్వనాథం
డెమ్మీ 68 పుటలు : వెల రు 1
యువకవి. 5.కింగ్స్‌వే, సికింద్రాబాదు.

దాశరథి అన్నట్లు ఊపించే మేధ, స్పందించ గల హృదయం, రాటుదేరిన కలం కవికి ఉండాల్సిన లక్షణాలలో ముఖ్యం, కాగా, వీనిలో మొదటి రెండు లక్షణాలూ యీ నలుగురు యువకుల్లోనూ ఉన్నాయని ప్రచురణకర్త అన్నమాట సత్యం.

మొత్తం నలుగురు కవుల్లోనూ అభ్యుదయ దృక్పథం కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నా, శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తి విశ్వనాథవారి నుద్దేశించి వ్రాసిన 'ఆయనొకడున్నాడు', 'బ్రాహ్మీమయ మూర్తి', అనే కవితలు పరస్పర విరుద్ధ భావాలతో కూడుకుని వున్నాయి

'ఎంత చక్కనిదైనా గతమంతా స్వర్గం గతాన్ని నెమరువేయకు' అన్న కవే 'గత కాలము మేలు వచ్చుకాలము కంటెన్' అనేవిశ్వనాథవారిని 'బ్రాహ్మీమయమూర్తి'లో 'తెనుగు తల్లి నోముల పంట' గా నివాళు లర్పించటం విడ్డూరంగా తోచక మానదు

చక్రవర్తి వేణుగోపాల్ కవితలో 'అభ్యుదయాలకి అర్థం వెతికి నాగరికతను నిర్వచించే' ప్రయత్నం కనిపిస్తోంది.

"అంతటా అమావాస్య ఆవరించిన ఈ దేశం చరిత్ర రాత్రిలో చుట్టూవున్న చీకటిని తిట్టుకొంటూ కూర్చోవడం కంటె ప్రమిత్ని. ఎంత చిన్న దీపాన్నయినా - వెలిగించి. వెలుతురును ప్రసాదించి. జ్యోత్స్నను నిదురలేపే ఓ జ్యోతిని వెలిగించటం కావాలి.

ఆది కలకాలం నిలవాలి ; మనకు మార్గదర్శి కావాలి!" అంటారు 'జ్యోత్స్నను జోకొట్టేసింది!' అన్న తన కవితలో 18 ఏళ్ళ శ్రీ అల్లంరాజు వెంకట్రావు.

'నేనేం వ్రాసేది?' అనే కవితలో 'ప్రపంచంముట్టుకుందనీ మొదలైన నత్రీక్యాన్ని స్ఫురించే నాలుగుబూతులు జోడించిరాసి కవిత్వంఅనడం నాకు చేతకాదు. అలా నేను వ్రాయలేను' అంటూ దిగంబర కవితను హేళనచేశారు.

'మిన్నునుండి జలజలా జారు జలధారు తీగెల్లా మన్నుపైజారి నింగినుండి నింపుకు వచ్చిన అమృతభాండాలు ఒలకపోస్తున్నట్టుగా నేలపైజారి ధరిత్రీ హృదయపు లోలోపలి పొరల్లోనికి చొచ్చుకొనిపోయి, మొలకలుగా, విచ్చుకొన్న ముత్యాల వెన్నులుగా జొచ్చుకొనివచ్చి, కృతజ్ఞతతో సింగిణిరాంజ నాలిచ్చి పుట్టినింటికి. మెట్టినింటికి ఖ్యాతితెచ్చి వితనం నాటిన వాని మోహాన చిరునవ్వుల తోరణాలు పేర్చి, వర్షంరావు. ఇది హర్షం అనిపించుకున్నావు నీవు ధన్యవు' అంటారు 'వానచుక్కతో నా స్వగతం' అనే కవితలో శ్రీ వంగపల్లి విశ్వనాథం. కుందుర్తి 'నగరంలో వాన' పోలికలున్నా, యిందులో కుందుర్తి కవితలో వున్నంతగా పరిణతి, సాంఘికదృష్టి కనిపించవు. అయినా వీరి పరిశీలనాశక్తి హర్షనీయం.

వర్ధిష్ణువులైన యువకవులు నల్గురూ మరింతగా కవితా వ్యవసాయం చేస్తారని ఆశిద్దాం.

—అరోరా

కళాకేళి

(సాహిత్య మాసపత్రిక)

(ఉగాదిసంచిక)

ఎడిటర్ : సోమసుందర్
వెల: రు. 1/- ; సంవత్సరచందా రు 7/-
గాంధీనగర్, కాకినాడ-4

బాల్యారిష్టాలు గడచి. ఇన్నాళ్ళకు చక్కని బాహ్యాలంకరణతో, ఆర్థిక సౌష్టవ సూచకాలైన అడ్వర్‌టైజుమెంట్లతో కళాకేళి ఉగాది సంచికతో ఐదవ సంవత్సరంలో అడుగుపెట్టడం ముదావహమైన విషయం.

ఇందులో పురిపండా అప్పలస్వామి, ఆవంత్స, ని. నా. రె. కుందుర్తి, సోమసుందర్, వే నరసింహారెడ్డి, శ్రీరాంక్ (హరో) ఇస్మాయిల్, శె శివరెడ్డి, మిరియాల రామకృష్ణ, తిరుపతయ్యల కవితలు యువకవులు సి. బాబూరావు, నిశాపతి, అదృష్ట దీపక్‌ల తొలకరి కవితలు ఉన్నాయి.

శ్రీరంగం శ్రీనివాసరావు 'నా కవిత్వం' అన్న వ్యాసం ఆయన పూర్తి చెయ్యవలసిన స్వీయ చరిత్రలో (ఆమనిక, అభ్యుదయ సాహిత్య చరిత్రలో) ఒక భాగంగా భాసిస్తోంది శ్రీ శ్రీ 'నా కవిత్వం' కథను పూర్తి చేస్తే ఎంతబాగుంటుందను !

యువకవియై కీర్తిశేషుడైన సి ఎ జగన్మోహన్ రాబర్ట్ ఫ్రాస్టుపై వ్రాసిన వ్యాసం వ్యాసాంతంలో యిచ్చిన ఫ్రాస్టు గేయానువాదం 'చీకటి నాటలు' బాగున్నాయి

బెర్టోల్డ్‌బ్రెస్ట్ జర్మన్ మూలానికి డా॥ ఎస్. వి. ఎస్. రావు అనువాదం, షావుకారు స్వగతం' అన్న గేయంబాగుంది.

ఎజ్రాపౌండ్‌ను ఇలియట్, ఈట్స్, జాయిస్, హెక్టవ్ ప్రభృతులు పౌండ్ గురుత్వాన్ని అంగీకరించారు కాబట్టి ఆధునికాంగ్ల కవితాపితా మహుడుగా పేర్కొన్న శ్రీ ఆర్. ఎమ్. చల్లా రిన 'ఎజ్రాపౌండ్' అన్న వ్యాసంలో ఎజ్రాపౌండ్ కవితా ప్రాశస్త్యాన్ని పూర్తిగా ప్రతిపాదింపలేకపోయారేమోననిపించక మానదు

కవిత్వతత్వానికిసంబంధించినసూక్తులతో శ్రీ హర్ష కూర్చిన 'దేహళి' మననం చెయ్యదగివుంది.

బలివాడ కాంతారావు 'నగ్నసుందరి' వి. సరళాదేవి 'మర్రిచెట్టునీడలో' డా వి. రాజారామ్ 'స్మృతుల అంచులు' అన్న కథలున్నాయి.

'నేపథ్యగాయకుడు' పేరిట కె. వి. రమణారెడ్డి, తిలక్ 'అమృతం కురిసినరాత్రి' కవితాసంపుటిపై చేసిన'ఒక' పరిశీలనవుంది. చెల్లాచెదురుగావున్న తిలక్ కవితలన్నీయిప్పటికైనా గ్రంథరూపం తాల్చాయికాబట్టి, తిలక్ కవిత్వంపై 'అనేక'పరిశీలనలు రావలసినఅవసరాన్ని రమణారెడ్డి 'ఒక'పరిశీలనముందుకు తెచ్చింది. నిష్పక్షపాత దృష్టితో విమర్శకులు యిందుకు పూనుకుంటారని ఆశిద్దాం.

పోతే సంపాదకీయంలో 'కలహంతో కలసి మెలిసి జీవించడంకంటె స్నేహంగా వేరింటి కాపురాలు పెట్టుకోవడంలో జాతికి కలిగే ప్రమాదమేమీ లేదని మేముద్ఘాటిస్తున్నాం ; ; తెలంగాణా సోదర ప్రజానీకం అభివృద్ధి చెందడానికి. ప్రత్యేక తెలంగాణామే సాధనమైతే అత్యవసరంగా దాన్ని వారు సాధించుకొనే హక్కు వారి కున్నది!" అన్న వ్యాఖ్యాయుధం కర్త ఉద్ఘాటన వారు పునర్విమర్శించు కోవలసినదిగా ఉందని గుర్తు చేస్తున్నాం.

వివరాలెంత తగ్గితే ముఖచిత్రం అంత బాగుండే అవకాశముంది.

—అరోరా

తెలుగు దేశం

(ఉగాదిసంచిక)

వెల: 0.50
- ప్రధాన సంపాదకుడు.-
శ్రీ బోయి భీమన్న
ముద్రణ, ప్రచురణ శ్రీమతి
తిరువీధి కోటేశ్వరమ్మ
10-4-6-హుమాయూన్ నగర్
హైదరాబాద్-28

* * *

పల్లి పాటలు

(గేయ సంపుటి)

రచన : బేదూరి గోపాలరావు
వెల : రెండు రూపాయలు
ప్రతులకు జ్యోతిర్మయి
సాహిత్య సాంస్కృతిక సమితి
వనపర్తి. మహబూబ్‌నగర్‌జిల్లా

స్వీకారం

సర్దార్ భగత్సింగ్
రచన శంకర్
వెల : రు 2.00
ప్రచురణ శంకర్ పబ్లికేషన్స్, సూర్యారావుపేట, విజయవాడ - 2.

* * * *

అనార్కలీ
రచన. ముద్దుకృష్ణ
వెల రు. 1 00
మేలుప్రతి . రు. 1.50

విచిత్ర వైద్యుడు
రచన ముద్దుకృష్ణ
వెల రు. 2.00

టీ కప్పులో తుఫాను
రచన : ముద్దుకృష్ణ
వెల సాధారణప్రతి రు. 2.00
మేలుప్రతి రు. 3.00

అశోక వనం
రచన ముద్దుకృష్ణ
వెల , సాధారణప్రతి 1.50
మేలు ప్రతి , 2.50

భీమా విలాపంలో భామా కలాపం
రచన ముద్దుకృష్ణ
వెల 2.00

కథలు
రచన , ముద్దు కృష్ణ
వెల ; సాధా ప్రతి 2.00
మేలు ప్రతి 3.00
పై ప్రచురణలన్నీ విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ - 2

* * *

సృష్టిలో తీయనిది
(కథా సంకలనం)
రచన : శ్రీ వాకాటి పాండురంగారావు
వెల 3.00

ఆరాధన
(నవల)
రచన : కోమలాదేవి
వెల : రు. 4.00.
పై రెండు పుస్తకాలు విజయా బుక్స్ మొగల్రాజపురం, విజయవాడ - 2
న్యూఢిల్లీ బ్రాంచి c/o టి ఆర్. రావు, 7 A/10 డబ్ల్యు ఇ ఎ. కరోల్ బాగ్ న్యూఢిల్లీ - 5.

విశ్వ బ్రాహ్మణుడగు తెనాలి రామలింగని చరిత్ర
వెల ; రు. 2.60
రచన ; చారిత్రక శిరోమణి
శ్రీ కొడాలి లక్ష్మీనారాయణ బి. ఎ.
మోపర్రు, తెనాలి తాలూకా గుంటూరు జిల్లా.

* * * *

YOUTH CHALLENGE
UN-EMPLOYMENT
Popular Edition Rs 2-00
Library Edition : Rs 5-00
New Generation Publications,
923 Faiz Road, New Delhi-5.

EDUCATIONAL

ACCOUNT TEST (ANDHRA PRADESH) for Special & Departmental Tests. Summaries & Previous Years Questions / Answers Available.

Prospectus Free Apply to:
ACCOUNT TEST INSTITUTE,
Egmore, MADRAS - 8.

ప్రసాద్
ప్రసాద్ ప్రభ గోల్డ్ కలములు
ప్రసాద్ డిస్ట్రిబ్యూటింగ్ ఏజన్సీస్
తెనాలి (ఆంధ్ర)

జర్మన్, గోల్డు & కాపీయింగ్ పాళీ కలములు దొరకును.

దరఖాస్తులు కోరబడుచున్నవి

ఈ కాలేజీలో రెండు సంవత్సరముల ఎయిర్‌క్రాఫ్ట్ మెయిన్‌టెనెన్సు కోర్సులో చేరుటకు వైమానికవృత్తి చేయదలచుచున్న విద్యార్థుల నుండి అఖిలభారత ప్రాతిపదికన దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రాస్పెక్టసు, అప్లికేషన్ ఫారములు మొదలగునవి రు. 2.50 మనియార్డరుద్వారా చేరిన తరువాతనే పంపబడును. తరువాతి బ్యాచి 1969 జూలై 7 నుండి ప్రారంభించబడును. దానికి అప్లికేషన్లు ఇప్పుడు కోరబడుచున్నవి. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే జరపాలి.

యస్. పి. లూయిజ్, F I C.E M L A , (ప్రిన్సిపాల్)
నదరన్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ. -(స్థాపితం 1954)
హెడ్డాఫీసు : కలమశ్శేరి, ఆల్వే-4. (కేరళ రాష్ట్రం).

కడుపు సంబంధమైన నొప్పులకు, బాధల చికిత్సకు

బాక్లా

(భారత ప్రభుత్వ రిజిష్టర్డ్ నం. 168344)
ఉదరశూల, అమ్లశూల, కడుపు నొప్పి, లివరులో నొప్పి, గుండెలో మంట, పుల్లత్రేన్పులు, మలబద్ధకము మొ॥ వాటికి దివ్యౌషధం.
1 సీసా రూ॥ 3/- 3 సీసాలు రూ॥ 8.50 ప్యాకింగ్ మరియు పంపుటకయ్యే ఖర్చులు అదనం. కోరినచో టోకు ధరలు తెలుపబడును.
ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

ది బాక్లా ఔషధాలయం
149, మహాత్మా గాంధీ-రోడ్, కలకత్తా-7

NEW LIGHT ON
Counter-revolutionary activities of Mao Tse Tung and his clique
Peking's Provocation
pp. 12, Rs. 0-10

This is the reproduction of an important article, published in Pravda on March 18, 1969, containing facts about events on the Soviet-Chinese border and throwing new light on the intentions of Mao Tse Tung and his clique.

EXPECTED SOON

MAO TSE TUNG DOES NOT CARRY FORWARD CULTURAL REVOLUTION BUT ORGANISES COUNTER REVOLUTIONARY PUTSCH

BY. WANG MING

Member of the Central Committee of the Communist Party of China, Veteran revolutionary well-known in the international communist movement

Rs 0-10

This is a most important book of current interest, which throws new light on the counter revolutionary activities of Mao Tse Tung and his clique in the Chinese Communist Party written by a veteran leader of the Communist Party of China

BOOK YOUR ORDERS WITH
VISALAANDHRA PUBLISHING HOUSE,
Eluru Road Centre — Vijayawada - 2,
VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar - Hyderabad.

ADMARK